ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఏప్రిల్ 11, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# తహావ్వూర్ రాణా అరెస్ట్..

**తీహార్ జైలుకు తరలించిన ఎన్ఐఏ**


**రాణాకు వీఐపీ ట్రీట్మెంట్.. బిర్యానీలతో మేపొద్దు**

న్యూఢిల్లీ: 26/11 ముంబై దాడుల కీలక సూత్రధారి, లష్కరే తోయిబా ఉగ్రవాది తహవూర్ రాణాను ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. అనంతరం, తీహార్ జైలుకు తరలించింది. తీహార్ జైలు నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసులు ఎన్ఐఏ కోర్టు ముందు రాణాను ప్రవేశపెట్టనున్నారు. తీహార్‌లోని హై సెక్యూరిటీ జైల్లోనే రాణాను ఎన్ఐఏ విచారణ చేయనుంది. ముంబై దాడుల వెనుక పాకిస్తాన్‌లో ఎవరెవరున్నారనే కోణంలో ఎన్ఐఏ విచారణ జరుపనుంది. 26/11 ముంబై దాడుల కీలక సూత్రధారి, లష్కరే తోయిబా ఉగ్రవాది తహవూర్ రాణా ఎట్టకేలకు భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి వచ్చిన రాణాను తీసుకు వచ్చిన ప్రత్యేక విమానం ఢిల్లీ పాలం ఎయిర్‌పోర్టులో గురువారం మధ్యాహ్నం ల్యాండయ్యింది. దీంతో దేశ రాజధాని రీజియన్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలో అడుగుపెట్టిన వెంటనే తహవూర్ రాణాను ఎన్ఐఏ అధికారికంగా అరెస్టు చేసినట్లు సమాచారం. అనంతరం ఎన్ఐఏ కోర్టుకు తరలించనున్నట్లు తెలుస్తోంది. అక్కడే ఎన్ఐఏ న్యాయమూర్తి 2008 ముంబై ఉగ్రదాడి కేసు విచారించనున్నారు. విచారణ అనంతరం.. ముందు నుంచి ప్రచారం జరుగుతున్నట్లు తీహార్ జైలుకు తరలిస్తారా? లేదంటే మరోచోట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

**తహవూర్ రాణాను విచారణ ఇలా ఉండనుంది**

26/11 దాడుల నిందితుడు రాణాపై దర్యాప్తు ఎలా జరుగుతుందనే అంశంపై పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తహవూర్ రాణాను ఎన్ఐఏ లేదా సంబంధిత దర్యాప్తు సంస్థలు అతనిని అరెస్ట్ చేస్తాయి. అనంతరం,

మిగతా 2లో



# యంగ్ ఇండియా నా బ్రాండ్



- విద్య, ఉద్యోగావకాశాలే లక్ష్యం
- సర్కారు ఆధ్వర్యంలో ప్రీ స్కూళ్లు పెడతాం
- పిల్లలకు ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం
- పేదలకు మంచి విద్య అందించేందుకే ఈ ఆలోచన
- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్: ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది

మిగతా 2లో






# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**జింకలు చనిపోయినా పట్టించుకోరా**

**కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం**

**మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి**

హైదరాబాద్: చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని

మిగతా 2లో


# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

జింకలు చనిపోయినా పట్టించుకోరా

కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం

మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి




హైదరాబాద్,ఏప్రిల్10: చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే

(మిగతా 2వ పేజీలో)



# బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

- వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి
- పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి
- అధికారులకు సూచించిన మంత్రి సీతక్క

# పల్లెలకు చేరువగా ఇంటర్నెట్



**ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం**

**ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి**

# బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘటన**



హైదరాబాద్,ఏప్రిల్10 : బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నారు. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పోలీసులకు కోరారు. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే

(మిగతా 2వ పేజీలో)






## ప్రభుత్వం విధుల్లో నుంచి

# తొలగించినా సీటు వదలని డైరెక్టర్

## పదవీ విరమణ పొంది పదేళ్లు

- పెన్షన్ 70 వేలు..... జీతం లక్ష రూపాయలు
- తాజాగా టెర్మినేట్ - అయినా సీటు వదలని జరీనా పర్వీన్
- రాజ్యాభి లేఖనం కార్యాలయంలో అంతా అయోమయం
- ఓవైసీ రికమండేషన్ - హుజూర్ అంటున్న ప్రభుత్వాలు



STATEMENT SHOWING LIST OF RETIRED EMPLOYEES/OFFICERS WORKING IN EDUCATION DEPARTMENT

| Sl. No. | Secretariat Dept / HOD | Name of Officer | Designation at the time of retirement | Date of retirement | Date of Reappointment on contract or outsourcing basis | Present Designation | Office in which Designated | Date till which the current engagement is there |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | |
| 1 | SARI | Dr. Zareena Praveen | Director | 31.07.2015 | 15.08.2015 | Director | Telangana State Archives and Research Institute | [illegible] |
| 2 | [illegible] | Prof. R. Limbadri | [illegible] | [illegible] | [illegible] | [illegible] | TSCHE | 28.06.2025 |
| 3 | TSCHE | [illegible] | Vice-Chairman-I | 31.12.2020 | [illegible] | Vice-Chairman-I | TSCHE | 27.06.2025 |
| 4 | TSCHE | Sri Sarabhaiah | Consultant | Retd. as Development Officer, O/o CTE | 29.09.2007 | Consultant | TSCHE | Oct-24 |
| 5 | TSCHE | Prof. A. Sadanandam | Consultant | Retd. Prof., KU | 05.08.2017 | Consultant | TSCHE | 5th August 2024 |
| 6 | TSCHE | Sri Chandrasekhar Potdar | Consultant | Retd. as JR and i/c FO from Osmania University | 05.07.2021 | Consultant | TSCHE | [illegible] 2024 |
| 7 | Potti Sreeramulu Telugu University (PSTU) | Sri. D. Vasu Prasad | Superintendent | 30.09.2020 | 22.02.2021 | Legal Consultant | Administration | 21.02.2024 |
| 8 | Hindi Academy | J.R. Suryanarayan Rao | Junior Accounts Officer | 31.03.2011 | 01.08.2019 | Senior Assistant | Hindi Academy | 31.12.2024 |
| 9 | Dr B R Ambedkar Open University | Prof S.V. Rajasekhara Reddy | Prof. of Geology | 31.03.2017 | 04.12.2023 | Adjunct Professor | Dept of Environmental Science | 30.11.2024 |
| 10 | Dr B R Ambedkar Open University | Prof. C Venkataiah | Prof. of Business Management | 31.07.2018 | 04.12.2023 | Adjunct Professor | Dept of Pub. Admn | 30.11.2024 |
| 11 | Dr B R Ambedkar Open University | Prof. Y S Kiranmayi | Prof. of Business Management | 31.08.2010 | 11.01.2022 | Adjunct Professor | Dept of Business Management | 31.01.2024 |




హైదరాబాద్,వార్త మిర్రర్,ఏప్రిల్ 9:రాష్ట్ర ప్రభుత్వం విధుల్లో నుంచి తొలగించినా సీటును వదలకుండా ఆఫీసుకు వస్తూ పెత్తనం చెలాయిస్తున్న రాజ్యాభిలేఖనం కార్యాలయ డైరెక్టర్ జరీనా ఫర్వీన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉద్యోగస్తులు డిమాండ్ చేస్తున్నారు.2009 సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు.31 జులై 2015 సంవత్సరంలో ఆమె రిటైర్డ్ అయ్యారు.డైరెక్టర్ గా జరీనా ఫర్వీన్ పదవీ విరమణ చేసినప్పటికీ ప్రభుత్వం రీఅప్పాయింట్మెంట్ చేస్తూ 31 మార్చ్ 2025 వరకు కొనసాగిస్తూ వచ్చింది. మెమో 72/ఎంపి/2024 ప్రకారం ప్రభుత్వం రీఅప్పాయింట్డ్,ఎంగేజ్డ్ ఆన్ కాంట్రాక్ట్ ఆర్ అవుట్ సోర్సింగ్ బేసిక్ లో పనిచేస్తున్న సుమారు 6 వేలకు పైగా మందిని ప్రభుత్వం ( టెర్మినేట్) తొలగించింది. హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగం లో టెర్మినేట్ కు గురైన లిస్టులో మొట్టమొదటి పేరు జరీనా పర్వీన్ దే. ఆమె ఏప్రిల్ ఒకటి నుంచి కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేదు.తొలగింపు గురైన ఉద్యోగులు యధావిధిగా వస్తూ తార్నాకలోని రాజ్యాభిలేఖనం కార్యాలయంలో డైరెక్టర్ గా జరీనా పర్వీన్ విధులు నిర్వహించడం విచిత్రం.టెర్మినేట్ గురైన యధావిధిగా విధులకు వస్తున్న డైరెక్టర్ జరీనా పర్వీన్ ను చూసి ఉద్యోగులంతా విస్తుబోతున్నారు.విషయాన్ని హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యమే.రిటైర్డ్ అయ్యి పది సంవత్సరాలుగా 70 వేల రూపాయల పెన్షన్,సుమారు లక్ష రూపాయల జీతం తోపాటు అలవెన్సులు పొందుతున్నారు.1987 సంవత్సరంలో జరీనా పర్వీన్ రాజ్యాభి లేఖనం కార్యాలయంలో రీసెర్చ్ అసిస్టెంట్గా ఉద్యోగంలో చేరారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్,డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతులు పొందారు.2009 సంవత్సరంలో డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.ఆమె డైరెక్టర్ గా పని చేసింది కేవలం ఆరు సంవత్సరాలు అయితే రీ అపాయింట్మెంట్ పొంది డైరెక్టర్ గా పది సంవత్సరాల పాటు పనిచేశారు.ఇదే శాఖలో పదోన్నతి అవకాశాలు లేక పదుల సంఖ్యలో డిప్యూటీ డైరెక్టర్లు ఎదురుచూస్తున్నారు. అర్హత ఉన్న పదోన్నతులు లేక ఎంతోమంది ఉన్నతాధికారులు నిరాశ,నిస్పృహతో విధులు నిర్వహిస్తున్నారు. టెర్మినేట్ గురైన ఉద్యోగస్తులు అవినీతి అక్రమాలకు పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారని,ప్రభుత్వం తీసిన జీ ఓ లకే విలువ లేకుండా ఎవరికి వారే ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నారని తోటి ఉద్యోగుల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాజ్యాభి లేఖనంలో తొలగింపుకు గురైన యధావిధిగా విధులకు హాజరవుతున్న డైరెక్టర్ జరీనా పర్వీన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీకి కటకం నర్సింగ్‌రావు రాజీనామా

## బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి ఏర్పాటు

## ఈనెల 15 తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : భారతీయ జనతా పార్టీలో ఈ మధ్యకాలంలో జరుగుతున్న పరిణామాలు,మీరు తీసుకుంటున్న రాజకీయ నిర్ణయాలు, అవలంబిస్తున్న పద్ధతులకు నా మనసు తీవ్రంగా కలత చెందింది నేనే పార్టీకి రాజీనామా చేశారు. నేనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా గత 10 సంవత్సరాల నుండి 20, 30, 40 సంవత్సరాలుగా పార్టీ కోసం అన్నిటిని త్యాగం చేసి, ఇల్లు వాకిలి వదిలేసి, చదువు సంధ్య వదిలేసి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న కూడా పార్టీ కోసం, దేశం కోసం, ధర్మం కోసం పనిచేసిన వాళ్లను కూడా పట్టించుకోకుండా పార్టీ పదవులు కూడా ఇవ్వకుండా వాళ్ళ ఆత్మ గౌరవాన్ని కించపరచడం ఇబ్బందికర పరిస్థితులు కలగజేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అంతే కాకుండా ముఖ్యమైన బీసీ నాయకులను ఎదగకుండా చేయడం ఒక పద్ధతి ప్రకారం కుట్ర జరుగుతుందన్నారు. వాళ్ళ ఆత్మ గౌరవాన్ని ఆత్మ అభిమానాన్ని కించపరిచే విధంగా అనేక సంఘటనలు జరుగుతున్నవని తెలిపారు. ఇంకా అనేక విషయాలు సంఘటనలు చూసి విని నాలాంటి వ్యక్తులు మనసు పెట్టి పనిచేయడం సాధ్యపడడం లేదని అన్నారు. కావున నేను చాలా రోజులు 2024 పార్లమెంటు ఎన్నికల నుండి పార్టీ క్రియాశీలమైన సంస్థ గతమైన విషయాలకు దూరంగా ఉంటూ చాలాసార్లు నా మనసును నేనే ప్రశ్నించుకున్నానని. ఇక నేను పార్టీలో కొనసాగలేను అనే నిర్ణయానికి వచ్చి పార్టీకి శారీరకంగా మానసికంగా దూరం కావాలని నిర్ణయానికి వచ్చాను అన్నారు. పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామాలు సమర్పిస్తున్నానని ఇది నేను నా మనస్ఫూర్తిగా తీసుకున్న నిర్ణయం అని తెలిపారు కటకం నర్సింగ్ రావు

### ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బిజెపికి 45 సంవత్సరాలుగా కటకం నర్సింగ్ రావు అనేక సేవలు!

1978 సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ లో బాల స్వయం సేవక్ గా ప్రారంభమైన కటకం నర్సింగ్ రావు ప్రస్థానం 1980 నుండి క్రియాశీల స్వయం సేవక్ గా సంఘంలో అనేక బాధ్యతలు నిర్వహిస్తూ అదనంగా 1982 సంవత్సరము నుండి ఏబీవీపీ, బిజెపి పార్టీ సంస్థల్లో క్రియాశీలకంగా ఎన్నికల్లో గాని ఉద్యమాలలో గాని అనేక ప్రాంతాల్లో పాల్గొంటున్న పెద్దలు బండారు దత్తాత్రేయ, టైగర్ ఆలే నరేంద్ర, బద్దం బాల్ రెడ్డి సన్నిత సంబంధాలు కలిగి ఉండడం మూలంగా ఎన్నికల్లో ఫిరియాసీలకంగా పని చేస్తూ రాష్ట్ర, జాతీయ ఉద్యమాలలో పాల్గొంటూ అందరి మన్ననలను పొందుతూ అటు ఆర్ఎస్ఎస్ ఇటు బిజెపి శ్రేణులతో మమేకమై చేశారు. 2016 సంవత్సరంలో డాక్టర్ లక్ష్మణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నప్పుడు రాష్ట్ర ఓబిసి మోర్చా మాజీ అధ్యక్షులు కాటన్ నరసింహ యాదవ్ నేతృత్వంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శిగా 2017 నుండి 2020 వరకు పని చేశారు పార్టీ విధానాలు పార్టీ నిర్ణయాలు బిసి నాయకుల ఎదుగుదలకు ఆటంకాలు కలిగిస్తున్న పార్టీ విధానాలు నచ్చక భారతీయ జనతా పార్టీకి కటకం నర్సింగ్ రావు రాజీనామా చేశారు

### బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా

### కటకం నర్సింగ్ రావు సారధ్యంలో “మన ఆలోచన సాధన సమితి” ఆవిర్భావం.!

మన ఆలోచన సంస్థ ద్వారా 9 నెలల నుండి 12 కులాలతో సుమారు 1500 మంది బిసి మేధావులతో, విద్యావేత్తలతో, రిటైర్డ్ ఉద్యోగులతో, న్యాయవాదులతో, ఉద్యమకారులతో కవులు కళాకారులు రచయితలు, వివిధ కుల సంఘాల నాయకులతో మన ఆలోచన సంస్థ సమావేశాలు, శిక్షణ శిబిరాలు, ఓరియంటేషన్ క్లాసెస్ ద్వారా బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ,సంస్కృతికంగా ఎందుకు అభివృద్ధి చెందలేకపోయారు అనే విషయాలపై అనేకసార్లు మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి. గ్రామస్థాయి నుండి బీసీలను/కులవృత్తులు చేసుకునే వాళ్లను చైతన్యపరిచి. బీసీ భావజాలాన్ని వ్యాప్తి చేయాలని ఉమ్మడిగా కలిసి ఒక్క అడుగు ముందుకు వేసి బీసీ సమాజాన్ని కలుపుకొని”మన ఆలోచన సాధన సమితి ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 15 4 2025 రోజున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ నిర్వహించాలని పిలుపునిచ్చారు “మన ఆలోచన సాధన సమితి “వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు



## కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్ ఎల్ఐసి ప్రీమియం కార్యాలయంలో లక్ష్మీపూజ

కల్వకుర్తి ఏప్రిల్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఫైనాన్స్ సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం కల్వకుర్తిలోని కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్ ప్రీమియం పాయింట్ ఎల్ఐసి కార్యాలయంలో ఘనంగా లక్ష్మి పూజ కార్యక్రమం జరిగింది. పి ఎల్ ఐ ఏ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజోత్సవానికి ఎల్ఐసి ఏడిఎం చంద్రశేఖర్, ఏవోవో వినయ్, సెక్రటరీ చారి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, ఏజెంట్ సీనయ్య సి ఎల్ ఐ ఏ బృందం దేవేందర్ తదితరులు పాల్గొనీ లక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఫైనాన్స్ సంవత్సరంలో వినియోగదారులకు అత్యుత్తమ పాలసీలను అందించి ఎల్ఐసి ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని ఏడిఎం చంద్రశేఖర్ అన్నారు. ఎల్ఐసి సంస్థ వినియోగదారులకు ఒక రక్షణ కవచంగా పని చేయడంతో పాటు భవిష్యత్తు ఆర్థిక అవసరాల నిధిగా ఉపయోగపడుతుందన్నారు.

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరి ంచారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు. ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ- ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్‌ల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

హైదరాబాద్,ఏప్రిల్10: బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు.



## లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవానికి - డా, ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం


యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో ఈనెల 12వ తేదీన జరగనున్న స్వయంభు శ్రీ ఓలేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని. బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్వయంభు శ్రీ ఓలేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు గోదా మల్లయ్య, అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, బోల్లపల్లి మాణిక్యం, బోల్లపల్లి అరవింద్, గోగు సోషల్, సిరికొండ అశోక్, పిట్టల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

కల్వకుర్తి ఏప్రిల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- నియోజకవర్గంలోని ఆమనగల్ పట్టణంలో "జై బాపు, జై భీమ్, జై సవిదాన్" అనే విశిష్ట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాసింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగానికి అంకితమైన ఈ కార్యక్రమం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలుస్తోంది. రాజ్యాంగ విలువలను ప్రజలలోకి తీసుకెళ్లే కార్యక్రమంగా ఇది నిలవాలి. అంబేద్కర్ గారి ఆలోచనలను, గాంధీజీ గారి సిద్ధాంతాలను యువతలో నాటాలి. ఈ సమాజంలో ఎవరూ వెనుకబడకూడదు. ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం లభించాలి. ఈ కార్యక్రమం అందుకు నాంది కావాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## త్రిఫ్టు ఫండ్ పథకంలో సహాయకుని పొదుపు వాటా 600 నుండి 800 గా పెంపునకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి

### సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)....

తిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుని వాటాగా చెల్లించే 600 రూపాయలను 800 చేయాలని వ్యవసాయ చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావును అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ ల ఆధ్వర్యంలో గురువారం సెక్రటేరియట్లో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుడు పొదుపు మొత్తం 600 నుండి 800 పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్, పద్మశ్రీ చింతకింది మల్లేశం అంకం పాండు, శ్యామల భాస్కర్, చెరుకు స్వామి, పోటబత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు




## పొన్నారం వాసికి ఎస్అండ్ పిసి జూనియర్ ఇన్స్ పెక్టర్ గా పదోన్నతి

మందమర్రి ఏప్రిల్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన సంకే రాజేష్ సింగరేణిలో ఎస్ అండ్ పిసి జమేదార్ గా రామగుండం 2ఏరియాలో విధులు నిర్వహిస్తూ ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్స్ పెక్టర్ గా పదోన్నతి పొందారు. పదోన్నతిపై ఇల్లందు కు బదిలీపై వెళ్లారు.పొన్నారం వాసి పదోన్నతి పొందడం పట్ల గ్రామస్తులు బంధుమిత్రులు గురువారం గ్రామంలో సంబరాలు నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఈయన పద్మ లింగయ్య సంకె శ్రీను, లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓయూలో ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు

## వేడుకలకు హాజరైన వందలాది మంది విద్యార్థులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 10 ......ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంత్యుత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న కార్యక్రమాలను కిక్కిరిసిన విద్యార్థుల కేరింతల మధ్య ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. మహాత్మా జ్యోతిబాపూలే, జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ల జీవితం, వారు నడిచిన మార్గం నేటి తరానికి ఆదర్శమని ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ అన్నారు. ముగ్గురు సంఘ సంస్కర్తలు భారత దేశ చరిత్రనే మార్చేశారని... అసమానతలు, అస్పృశ్యత, కుల వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడి ఘనసీయమైన మార్పులకు బాటలు వేశారని గుర్తు చేశారు. విద్య, మహిళాసాధికారత కోసం చేసిన కృషిని కొనియాడారు. భారత సమాజంలో సంస్కరణల దిశగా చేసిన విప్లవాత్మక మార్పులు మహనీయుల దూరదృష్టి వల్లే సాధ్యమయ్యాయని గడ్డం ప్రసాద్ కుమార్ వివరించారు. వారు చూపించిన మార్గం.... సమాజంలో ఉన్న కఠిన స్థితగతులు, వివక్షలు, అసమానతలను తొలగించేందుకు ఎంతగానో సహాయపడ్డాయని గుర్తు చేశారు. మహనీయుల జయంతి సందర్భంగా వారు అనుసరించిన మార్గాన్ని భవిష్యత్తు తరాలకు అన్వయించేలా నేటి తరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని... ఇటీవలే విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగాల కల్పనలోనూ విప్లవాత్మక మార్పులు చేస్తోందని వివరించారు. మహిళలు, విద్యార్థులు, పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల భర్తీ కోసం ఇటీవలే ప్రభుత్వ నియమావళి విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేసిన స్పీకర్.... సజావుగా నియామక ప్రక్రియ పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంత్యుత్సవాల్లో పాల్గొనే అవకాశం రావట ఆనందంగా ఉందని అన్నారు. అద్భుతమైన కార్యక్రమం ద్వారా మహనీయుల జీవితాలను విద్యార్థులకు పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించటం నిజంగా ఆదర్శప్రాయమని... ఇందుకు కృషి చేస్తున్న ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చొరవను అభినందించారు.గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్.. తన ప్రసంగం ద్వారా విద్యార్థులను ఉత్తేజ పరిచారు. భారత చారిత్రక వాస్తవాలను వివరిస్తూ... మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వాస్తవిక సమాజాన్ని అర్థం చేసుకోవటం తో పాటు సైంటిఫిక్ అవగాహనను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అపసవ్య ధోరణులను అర్థం చేసుకుని... రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునే దిశగా యువత ఆలోచించాలని అన్నారు. ప్రొఫెసర్ కుమార్ నేతృత్వంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తీసుకున్న చొరవ మిగతా విద్యాసంస్థలు కూడా తీసుకోవాలని... మహనీయుల చరిత్ర, వారి దృక్పథాలను భవిష్యత్తు తరాలను అందించాలని ఆకాంక్షించారు. భారత దేశంలో విద్య, సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా ఫూలే జీవితం ఆదర్శమని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా, శ్రామిక హక్కుల కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని విద్యార్థులు అధ్యయం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, సమాన హక్కులు ఉండాలని అందుకు అనుగుణంగా కార్యాచరణ అందించిన స్వాప్నికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అభివర్ణించారు. మహనీయులు అందించిన స్ఫూర్తితో సమాజానికి అవసరమైన మేధస్సు అందించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్ర, ప్రతిష్ట, ప్రపంచ, జాతీయ స్థాయి గుర్తింపు ను ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ వివరించారు. శాస్త్ర సాంకేతిక, అంకురాల ఏర్పాటు, నూతన ఆవిష్కరణలత పాటు సామాజిక అంశాలపై విస్తృత అధ్యయనం ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కారం దిశగా పరిశోధకులు, విద్యార్థులు కృషి చేస్తున్నారని వెల్లడించారు. విధాన నిర్ణయాలు, సంక్షేమ పథకాలు, వాటి ప్రభావం పై పరిశోధనల ద్వారా ప్రభుత్వానికి అవసరమైన నివేదికలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.మహనీయుల జయంత్యుత్సవాలను ప్రారంభించిన శాసనసభాపతి ప్రసాద్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవాల తర్వాత పలు అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. "అట్టడుగు వర్గాల సాధికారత %-% వర్తమానం %-% భవిష్యత్తు %-% అవకాశాలు" అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి కీలకోపన్యాసం చేశారు. మొదటి రోజు పదమూడు అంశాలపై పలువురు అధ్యాపకులు, నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. మరో మూడు రోజుల పాటు మహనీయుల జయంత్యుత్సవాలు జరగనున్నాయి.ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ తో పాటు యూజీసీ వ్యవహారాల డీన్ కార్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దాదాపు 15 వందల మందికిపై గా విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ నాయక్, ప్రొఫెసర్ లావణ్య, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సన్నబియ్యం లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సి శంకర్ నాయక్

మిర్యాలగూడ , ఏప్రిల్ 10:-( వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నానని చెప్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు బండీ యాదగిరిరెడ్డి, చల్లా వెంకన్న, వెంకటయ్యలు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన క్రాంతికి ఘన సన్మానం

మందమర్రి ఏప్రిల్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం.పట్టణానికి చెందిన సుజాత- రమేష్ దంపతుల కుమారుడు దుర్గం క్రాంతి 552.5 ర్యాంకు సాధించి గ్రూప్ 1 ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి సంస్థ సభ్యులు మాట్లాడారు. ప్రాథమిక విద్య లో తల్లిదండ్రులు కష్టాలను గుర్తించుకొని మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని లక్ష్యం పెట్టుకుని పదో తరగతి లో 9.7 జిపిఎ సాధించి తిరుపతి లో డిప్లమో మైనింగ్ పూర్తిచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, 30 వేల ట్యాప్ అందుకున్నారని వారు గుర్తు చేశారు.అనంతరం సింగరేణిలో ఓవర్ మెన్ ఉద్యోగం సాధించి ఉద్యోగం చేస్తూనే బీటెక్ పూర్తి చేసి ఎన్నో కష్టాలను భరిస్తూ ఈరోజు గ్రూప్ గ్రూప్ వన్ సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడని ఆన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివించినందుకు ఉన్నత స్థాయి ఉద్యోగంతో వారికి బహుమతి అందించాడని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు శనిగారపు కుమార్, దుర్గం స్వామి, కాదాసి రవీందర్, కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసాల సంపత్ లు పాల్గొన్నారు.



## నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్న ఎక్సైజ్ పోలీస్ లు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట, మూటపల్లి, వస్తాపూర్, తాట్లావాయి గ్రామాలలో ఉదయం 4 గంటలనుండి నాటు సారాయి రవాణా చేస్తున్నారానే సమాచారం తో ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది రూట్ వాచ్ నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు ద్వీచక్ర వాహనాలపై నాటుసారాయి రవాణా చేస్తూ అధికారులకు పట్టుబడ్డారు. వారినుండి (10) లీటర్ల సారాయి ని మరియు రెండు ద్వీచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిలో తాట్లావాయి గ్రామానికి చెందిన బాణావత్ శ్రీను నుండి (5)లీటర్ల సారాయి, ద్వీచక్ర వాహనం ని వస్థాపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ వెంకటేష్ నుండి (5) లీటర్ల సారాయి ని ద్వీచక్ర వాహనం ను స్వాధీనం చేసుకున్నారు. సారాయి రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని సీఐ సర్వేశ్వర్ తెలిపారు. ఇట్టి దాడులలో ఎస్ ఐ రాజేందర్ మరియు సిబ్బంది కిషోర్, రమేష్, కిరణ్, బీరయ్య, దేవేందర్ లు పాల్గొన్నారు. జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం, కలిగి ఉండటం, అమ్మడం, రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ తెలియచేశారు.



## మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నది

### రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

మిర్యాలగూడ , ఏప్రిల్ 10:- (వార్త మిర్రర్) కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని, రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర విత్తన ఆభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. ఎఐసీసీ పిలుపు మేరకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలు చేత బూని పాదయాత్ర నిర్వహించారు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మోడీ ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్, సీనియర్ నాయకులు పీ.రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ ఆలీ, బ్లాక్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నుకల వేనుగోపాలెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశుడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి. జాని, మోయిజ్, షేక్ అజారుద్దీన్, బసవయగౌడ్, కాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్, బెజ్జం సాయి, ఇజ్రాయిల్, ఎన్ఎస్ ఐయు జిల్లా అధ్యక్షుడు ఎండి.ఆరిఫ్, పాల్గొన్నారు.




## చందానగర్ ఇన్స్పెక్టర్ గా సుంకరి విజయ్

చందా నగర్ వార్త మిర్రర్ : చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా సుంకరి విజయ్ నియమితులయ్యారు. పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సుంకరి విజయ్ ని చందానగర్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఇక్కడ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాలవెల్లి సైబరాబాద్ క్రైమ్స్ విభాగానికి బదిలీ అయ్యారు. కాగా సుంకరి విజయ్ గురువారం సాయంత్రం పాలవెల్లి నుంచి చార్జ్ తీసుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలో పలువురు నాయకులు పాళవెల్లికి వీడ్కోలు విజయ్ కి స్వాగతం పలికారు.



## సంయుక్త్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమం.

కోరుట్ల వార్త మిర్రర్ ఏప్రిల్ 10.కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ సంయుక్త్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ దీక్షపరులకి అరటి పండ్లు మరియు గ్లూకోస్ వాటర్ అందించారు, ఇలాంటి సమాజ సేవలో తాము ఎప్పుడూ ముందు ఉండి తమ యొక్క సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న%శీ% అని యూత్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శశి రిశ్వంత్, కౌశిక్, రాజేష్ ,వరుణ్, భీమ్రాజ్ పటేల్ ,మహీధర్ ,సుమంత్, సతీష్ మరియు ఆదర్శనగర్ కాలనీ సభ్యులు బురుగు రామస్వామి గౌడ్ ,ముత్యాల గంగాధర్, పడాల వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్ ,స్కంద కాశీ వినోద్ కుమార్ ,ఆరేటి రాజేందర్ , ఉష కోల రాములు, చిలువేరి సాయికృష్ణ పాల్గొన్నారు



## మెట్టుగూడ డివిజన్లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 10 ....భారతీయ జనతా పార్టీ మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు ఆదర్శ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో భాగంగా మెట్టుగూడ డివిజన్ హమల్ బస్తీలోని హనుమాన్ దేవాలయాని సందర్శించుకొని ఆంజనేయులు స్వామి ఆశీసులతో బూత్ నంబర్ 30,31,32 లో బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిశా కమిటీ మెంబర్ శారద మల్లేష్,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికారప్రతినిధి ప్రభు గుప్తా,సీనియర్ లీడర్సత్తూరి రవీందర్, అంజన్న, రాజేష్ నాయర్,నీలం శ్రీనివాస్ ముదిరాజ్, సరోజ, నాగమల్లేశ్వరీ, బుష్పాక్ శ్రీనివాస్, ముత్తు మంజుల,రమేష్ కుమార్,రమేష్ ముదిరాజ్, గోపి,ఎస్ శ్రీనివాస్ ముదిరాజ్, భానుమతి, శ్రీమతి శేషి కళ, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారనున్న అంగన్వాడిలు

మిర్యాలగూడ ఏప్రిల్ 10:-( వార్త మిర్రర్)సమగ్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి పూర్వ ప్రాథమిక పాఠశాలలు(ప్రీ ప్రైమరీ స్కూల్స్) గా మారనున్నాయి. తొలుత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోనేపూర్వ ప్రాథమీక విద్య (ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్)అందించనున్నామని మెటీరియల్ సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం అందించింది. అయితే జాతీయ విద్యా విధానంలో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ తప్పని సరి అని పేర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి - పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పేర్ల బోర్డులను తయారు చేసి ఆయా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ప్రాజెక్టులకు పంపించారు. మండలాల్లో, పట్టణాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల గ్రామాల పేర్లు ముద్రించి పంపారు. వీటిని ఎప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చెస్తారని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతను ప్రశ్నించగా త్వరలో ఏర్పాటు చేస్తామని వివరించారు. మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల్లో ముందస్తు ప్రాథమిక విద్య తప్పనిసరిగా అందస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల భవనాల గోడలపై పూర్వ ప్రాథమిక పాఠశాలల బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదాన్ని తాము వ్యతిరేకిస్తున్నాం.... మాల యూత్ ఫెడరేషన్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 10 ....మాల యూత్ ఫెడరేషన్ ,మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాందాల భాస్కర్ , మాదాసు రాహుల్ లు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం ని వ్యతిరేకిస్తున్నాం .ఒక వర్గాణికి మేలు చేసే విదంగా ఇంకో వర్గాన్ని అన్యాయానికి గురిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమన్నారు. .కాంగ్రెస్ పార్టీ - గాంధీ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల విషయంపై ఏ విధంగా మోసం చేశారో దళితులను విడదీసి మాలలకి చేసిన ద్రోహానికి తేడా లేదన్నారు.జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ అంటూ తెలంగాణ పల్లెల్లో తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా అంబేద్కర్ కు వెన్నుపోటు పొడిచిన పార్టీ ఈ రోజు పల్లెల్లో తిరగడం హాస్యాస్పదం అన్నారు. గవర్నర్ కాంగ్రెస్ పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారి వర్గీకరణ బిల్లును రివ్యూ చేయకుండా ఆమోదించడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామనితెలంగాణ లో 30 లక్షల పైగా ఉన్న మాలలను 2011 లెక్కల ప్రకారం తక్కువగా చూపెట్టి ఈరోజు మాలలకు తీరని అన్యాయాన్ని చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ లో లోపాలు ఉన్నాయని అది ఒక తప్పుల తడకగా , లోపభూయిష్ఠంగా ఉందని చెప్పి ఎస్సి వర్గీకరణ విషయం లో మరోసారి పునరాలోచన చేయాలనీ చెప్పిన కూడా మాల జాతి మాట వినకుండా మాల జాతి జీవితాల్లో చీకటిని నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం.కష్ట కాలంలో కాంగ్రెస్ కి అండగా నిలబడ్డ మాలలను ,అవమానపరుస్తూ మాలల అనుబంధ కులాల విద్యార్థులు , యువతీ యువకుల ,ఉద్యోగస్తుల జీవితాలకి తీరని అన్యాయం చేసారని ఆరోపించారు.రాజ్యాంగ బద్దంగా జరగాల్సిన ఎస్సి వర్గీకరణని ఇష్టం వచ్చినట్టు చేసి , మాలలకు రావాల్సిన వాటా కంటే తక్కువ ఇవ్వడమే కాకుండా ,మాలల జనాభాని తక్కువ చేసి చూపెట్టి , రోస్టర్ పాయింట్లలో కూడా తీరని అన్యాయం చేస్తూ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాలలపై కక్షసాధింపు చర్యలకి నిదర్శనం రోస్టర్ పాయింట్లలలో తప్పులు జరిగాయని చెప్పిన కూడా మా విన్నపాలను లెక్కలోకి తీసుకోలేదన్నారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని తెలంగాణలోని వెనుకబడిన మాల ,మాల అనుబంధ జాతుల పతనానికి నాంది పలికిన రేవంతరెడ్డి సర్కార్ ని ఈరోజు నుండి మాల విద్యార్థులుగా , యువతీ ,యువకులుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాల జాతి శత్రువుగా ప్రకటిస్తున్నాము. తెలంగాణ మరియు దేశం లో కాంగ్రెస్ పార్టీ పతనానికి ఈ ఆర్ట్స్ కాలేజీ వేదికగా నాంది పలుకుతున్నామని పేర్కొన్నారు.3 గ్రూప్లుగా ఎస్సిలని విడగొట్టి అందులో మాలాలని అత్యంత అభివృద్ధి చెందిన వాళ్ళుగా పరిగణిస్తూ ,ఎటువంటి ఎంపరికల్ డేటా ,సైంటిఫిక్ డేటా లేకుండా మాలలని గ్రూప్ 3 లో చేర్చి 5% ఇవ్వడం అనేది అత్యంత హేయమైన చేర్యగా చెప్తున్నా కూడా మా జాతి ఆర్థిక ,సామాజిక పరిస్థితులని ఎటువంటి అంచనా వేయకుండా ఇష్టారీతిన చేసిన ఈ వర్గీకరణను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూన్నాం.ఇప్పటికైనా మాల , ప్రజా ప్రతినిధులు ,ఉద్యోగస్తులు , యువకులు , విద్యార్థిని విద్యార్థులు అందరు ఏకం అయ్యి దీనిపై పోరాటానికి సిద్ధం అవ్వాలని ,అన్ని పార్టీలలో ఉన్న మాల నాయకులూ కచ్చితంగా ఏకతాటిపైకి వచ్చి మాట్లాడి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలనీ ఇప్పటికైనా ఎస్సి వర్గీకరణ జరిగిన తీరు పరిశీలించి , ఈ వర్గీకరణ అంశం ని ముగింపు పలకాలని డిమాండ్ చేస్తున్నాం .ఈ కార్యక్రమంలో దిలీప్,రమేష్ , రవి, అంజీ, శ్రీకాంత్,నిఖిల్, టింకు, సాయి , నరేష్ ,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శిశు, బాలిక, గర్భిణి లపై రక్తహీనత పై అవగాహన కార్యక్రమం




మిర్యాలగూడ ఏప్రిల్ 10:- (వార్త మిర్రర్) ప్రతిపాదిత నేపద్యం-1 మొదటి1000 రోజులపై దృష్టి నేపథ్యంలో పోషణ మాసం కార్యక్రమం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఐసీడీఎస్ పీఓ రేఖల మమత అధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడల్లో గురువారం నిర్వహించారు. మిర్యాలగూడ మండలం బండమీదగూడెం సెక్టార్ పరిధిలోని తడకమల్ల-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. శిశువులలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి చేతులు కడుకోవడం పరిశుభ్రత నిర్వహించడంపై తల్లులకు అవగాహన కలిపించారు. రక్తహీనత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రక్తపరిక్ష శిబిరం ను ఏర్పాటు చేషారు. రక్తపరిక్ష శిబిరంలో గర్భిణిలకు కౌమారదశలో ఉన్న పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు.గర్భిణీ, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లల తల్లులకు, కౌమారదశ బాలికలకు రక్తహీనత గురించి అవగాహన కలిగించి, చేతుల పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను గురించి వివరించారు. ఆరోగ్యలక్ష్మి ఒక్కపూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ కేంద్రంలో ప్రతీ గర్భిణీ, బాలింత తిని వెళ్లాలని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్ వైజర్ హేమాదేవి, గ్రామకార్యదర్శి మురళీమోహన్, లేబ్ టెక్నీషియన్ సైదులు, జిల్లా మహిళా సాధికారత లిటరసీ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు అబేదా, జి.మాధవి మెహరున్నిసా, జ్యోతి, భారతి, హెల్పర్లు జె.లక్ష్మమ్మ టి.మణెమ్మ, వి.అంజమ్మ, ఆశ కార్యకర్త బి.శైలజ ఎఎన్ఎం బి.వనజ గర్భిణీ ,బాలింతలు, కిశోరబాలికలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు విద్యానగర్ అంగన్వాడీ సెంటర్లో పోషణ పక్షంలో బాగంగా చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు మల్టీ గ్రైన్ పై అవగాహన తల్లులకు కల్పించారు. ఆశా వర్కర్లు టీచర్స్ చిన్నమ్మ, లత, నర్మద, హెల్పర్స్ విజయలక్ష్మి పాల్గొన్నారు. పోషణ పక్షంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు, కౌమారదశ బాలికలకు రోజు తీసుకునే పోషకాహారం ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని పరిశుభ్రంగా లేనియెడల రోగాల బారిన పడతామని తెలియజేస్తూ స్త్రీలలో రక్తహీనత నిర్మూలనకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, తగు జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పి నాగలక్ష్మి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సభ్యులు ఆశా వర్కర్స్ రాణి, మల్లీశ్వరి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, ఝాన్సీ, సరిత, పద్మ, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు యువకులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాలలో రక్తహీనత పరిశుభ్రతలపై అవగాహన

### శిశువులకు ఇన్ఫెక్షన్ మరియు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకి కంటి పరీక్షలు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 10

ఐసిడిఎస్ జగిత్యాల సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో 10 ఏప్రిల్ 2025 గురువారం రోజున రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామం లో ప్రాథమిక పాఠశాల యందు పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహిస్తూ సిడిపిఓ మమత మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ఎనీ మియా గూర్చి మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భవతికి నార్మల్ గా12 గ్రాముల రక్తము ఉండాలని తెలిపినారు. గర్భం దాల్చిన ప్రతి స్త్రీకి రక్తం తక్కువ ఉన్నచో పుట్టబోయే బిడ్డకు బరువు తక్కువ పుట్టడం, రక్తహీనతతో ఉండడం చాలా రకాలైన అనారోగ్యకరంగా ఉంటుంది. కాబట్టి కచ్చితంగా ప్రతి గర్భిణీ తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలని, అందులో భాగంగా ఆకు కూరలు ఎక్కువ మోతాదులో పప్పులు, మొలకెత్తిన ధాన్యాలు, బెల్లం, నువ్వులు, పల్లీలు సీజనల్ లో దొరికే ప్రతి ఒక్క పండ్లను ఎక్కువ శాతం మరియు మాంసము తక్కువ మోతాదులో తీసుకోవాలని, చేపలు గ్రుడ్డు ఎక్కువ మోతాదులో తినాలని, మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటికి డబ్బాలను పెట్టుకొని మూతలు పెట్టి జాగ్రత్తగా ఉండాలని, అలా లేనిచో దోమలు ఈగలు వాటి వలన మలేరియా డెంగ్యూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఆహారం తినేముందు చేతులు శుభ్రంగా కడగడం అలవాటు చేసుకోవాలని తెలిపినారు. ఆర్ బి ఎస్ కె ఆరోగ్య బృందం వారి ఆధ్వర్యంలో 120 మంది పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించినారు. ఇందులో కంటి శుక్లాం, కంటి ఉచ్చర్గం మొదలైన కంటి పరీక్షలు అవసరమైన పిల్లలను తదుపరి చికిత్సల కోసం ఉన్నత ఆరోగ్య కేంద్రానికి పంపించినారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలను ప్రతినెల బరువులు పొడవులు చేయించుకుని వారి ఎదుగుదల ఉన్న విధానాన్ని తల్లిదండ్రులు గమనించుకుంటూ అంగన్వాడి టీచర్ ద్వారా గృహ సందర్శనలో సలహాలు, సంప్రదింపులు ఇస్తున్నారు. ఇందులో భాగంగా గర్భిణీకి సీమంతం ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఆర్ బి ఎస్ కె బృందం డాక్టర్ నరేందర్, డాక్టర్ రేవతి, ఫార్మాసిటీ గౌతమి సిడిపిఓ మమత, సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం జలజ, అంగన్వాడీ టీచర్లు జమున, రమాదేవి, నిషిత, ఆశాలు లత, మమత, లావణ్య, ఆయాలు లక్ష్మీ, పల్లవి, లక్ష్మి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిషోర్, బాలికలు పాల్గొనడం జరిగింది.




## నాణ్యమైన ధాన్యాన్ని మిల్లుకు తీసుకువస్తే మద్దతు ధర చెల్లిస్తాం

## ప్రభుత్వ ఇస్తున్న సన్నబియ్యం వల్ల మార్కెట్లో ధరలు తగ్గాయి

మిర్యాలగూడ ఏప్రిల్ 10:- (వార్త మిర్రర్) నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఇస్తామని మిర్యాలగూడ రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరి, బండారు కుశలయ్యలు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లతో రైస్ మిలర్స్ సమావేశం అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ ల సమక్షంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ధాన్యం విపరీతంగా వస్తుందని, కొన్ని మిల్లులకే రావడం వల్ల సమస్య తలెత్తుతున్నదని వారన్నారు. హెచ్ఎంటి ధాన్యం వద్దే సమస్య వస్తున్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వం సన్న బియ్యం సబ్సిడీ ఇస్తుండటంతో బియ్యం మార్కెట్ పడి పోయిందని, హైదరాబాద్ లో బియ్యం ధర తగ్గిందని ఆయన అన్నారు.ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి చెందిన సుమారు 90 శాతం ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 10 శాతం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ధాన్యం ట్రాక్టర్లను మరికొన్ని మిల్లులకు తరలిస్తున్నామని, వెసులుబాటు కలుగుతుందని వారన్నారు. వారి వెంట జిల్లా పౌరసరఫరాలు అధికారి తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ ఎండి. జావేద్, రైస్ మిలర్స్ అసోసియేషన్ కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, రేపాల అంతయ్య, గుడిపాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## సామాజిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 10

జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో గురువారం రోజున సామాజిక ఆరోగ్య కేంద్రం ని కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ .పి . సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు. ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్, క్యాన్సర్, ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పైన భవనం రెండు కోట్ల తో నిర్మిస్తున్న పనులను 70% పూర్తయిందని ఇంకా 30% పనులను తుది దశకు రెండు నెలల్లో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం పెంచాలని పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులు ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూ ధన్ తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో డి సి హెచ్ ఎస్ రామకృష్ణ, హెల్త్ సూపర్ డెంట్ రవి, కాంట్రాక్టు సైట్ ఇంజనీర్ శ్రీకాంత్, ఆస్పత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.